భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

16, డిసెంబర్ 2025, మంగళవారం | భారత్ సమాచార్

# నర్సాపూర్‌లో ప్రభుత్వ కార్యాలయాల అస్తవ్యస్తత



**భారత్ సమాచార్, మెదక్ జిల్లా**: నర్సాపూర్ ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేకపోవడం, ఉన్నవాటిని వినియోగించలేని దుస్థితి నెలకొనడంపై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సరైన పర్యవేక్షణ, నిర్వహణ లేకపోవడంతో వివిధ పనుల కోసం వచ్చే వృద్ధులు, వికలాంగులు అవస్థలు తప్పడం లేదు. ముఖ్యంగా తహశీల్దార్, ఆబ్కారీ సర్కిల్ కార్యాలయాలు ఎత్తైన గుట్టపై ఉన్న నీటిపారుదల శాఖ అతిథి గృహంలోకి మార్చారు. ఇక్కడికి రాకపోకలు వృద్ధులకు కష్టంగా మారింది. జూనియర్ సివిల్ కోర్టు భవనం కూలిపోవడంతో ఇతర కార్యాలయాలు ఒకదాని తర్వాత మరొకటి తరలిపోతూ అస్తవ్యస్తంగా మారాయి. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు.

© 2025 Bharath Samachar